SK1 one NEWS HD
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 175 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 13-09-2026

## వైఎస్సార్ అభిమానులను, ప్రజలను నమ్మి పార్టీ పెట్టారు.



- కుటుంబాలను విడదీసే చరిత్ర చంద్రబాబుది
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు కుటుంబాలను విడదీసే చరిత్ర ఉందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.
- బొత్స సత్యనారాయణ కుటుంబాన్ని ఎవరూ టచ్ చేయలేరు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కుటుంబాలను విడదీసే చరిత్ర ఉందని మాజీ మంత్రి మిగతా 2లో

## ఏపీ వైద్యరంగానికి
# డబుల్ ఇంజిన్ బలం
### రూ.249 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించిన నడ్డా, చంద్రబాబు

- చంద్రబాబు, సత్యకుమార్‌పై నడ్డా ప్రశంసల జల్లు
- "ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం సురక్షిత చేతుల్లో ఉంది"
- చంద్రబాబు నాయకత్వం..
- సత్యకుమార్ కృషిపై పూర్తి విశ్వాసం ఉందన్న కేంద్ర మంత్రి
- ఈ గవర్నమెంట్ తప్పు చేయదు.. డీఎస్సీ కండక్ట్‌పై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- విజయవాడలో నడ్డా, చంద్రబాబు పర్యటన
- రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి 500 క్రిటికల్ కేర్ బెడ్లు
- త్వరలో 'సంజీవని' ప్రాజెక్టు ప్రారంభిస్తామన్న సీఎం చంద్రబాబు
- అమరావతి బయో క్వాంటం వ్యాలీకి జాతీయ హోదా కోరిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి సాధ్యమైందన్న చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్‌లో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో పర్యటించి, రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?



- బీఆర్ఎస్ నేతలపై కేసులు.. వారిపై మౌనం ఎందుకు?: కేటీఆర్
- బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన
- కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి
- మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న

అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. మిగతా 2లో

## ప్రపంచ సమస్యలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపాలి

- దిల్లీ సదస్సులో ప్రధాని మోదీ పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న సంఘర్షణలకు బ్రిక్స్ దేశాలు సముచిత పరిష్కారం చూపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు
- గ్లోబల్ సౌత్ దేశాలు ఇకపై కేవలం నిబంధనలు పాటించేవిగా మాత్రమే ఉండకూడదని, ప్రపంచానికి కొత్త నియమాలు నిర్దేశించే శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు.



బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

## ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ మిగతా 2లో

## విజ్ఞప్తులు చేయడం కాకుండా, పిల్లల పెంపకాన్ని సులభతరం చేయాలి



- ఎక్కువ మంది పిల్లలను కనాలన్న సీఎం చంద్రబాబు.. విజయసాయిరెడ్డి స్పందన
- ఆలోచన చేయండి... తిరగబడండి
- ఎక్కువ మంది పిల్లల్ని కనాలని సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుపై విజయసాయిరెడ్డి విమర్శ
- ఒక్కరే బిడ్డ ఉన్న చంద్రబాబు ఈ పిలుపునివ్వడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- పిల్లల పెంపకానికి అయ్యే ఖర్చులు, సౌకర్యాలపైనే కుటుంబాలు నిర్ణయం తీసుకుంటాయని స్పష్టీకరణ

రాష్ట్రంలో యువత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తిపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. కేవలం ముఖ్యమంత్రి పిలుపునిచ్చినంత మాత్రాన ప్రజలు ఎక్కువ మంది పిల్లల్ని కనరని, అందుకు అనువైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన హితవు పలికారు. మిగతా 2లో

## వినాయక మండపాలకు
# ఉచిత విద్యుత్
### "గణేశ వేడుకలకు ఎక్కడాలేని విధంగా ఈ సౌకర్యం అందిస్తున్నాం"

- గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి
- మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.
- పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు.
- ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు.
- దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు.



వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద మిగతా 2లో

## ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు వేగంగా పడుతున్నాయి



- వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఆదిలాబాద్ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు వేగంగా పడుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
- ఈ అంశంపై శనివారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమైనట్లు తెలిపారు.

వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఆదిలాబాద్ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు వేగంగా పడుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ అంశంపై శనివారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి మిగతా 2లో

## ఏపీలో భారీ వర్షాలు, వరదలపై
# ప్రజలను అప్రమత్తం చేయండి
### వాగులు పొంగుతున్న వేళ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించండి

- అవసరం ఉన్న చోట తక్షణం పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా యంత్రాంగం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచనలు
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న క్రమంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు.



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న క్రమంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, మిగతా 2లో

## వైసీపీ హయాంలో రైతులను గాలికొదిలేశారు



జగన్ హయాంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఎక్కడ?
రైతులకు చేసిన సాయం ఎంత?
బడ్జెట్‌లో కేటాయింపులు చూపించి.. రైతులకు మాత్రం నిధులు ఇవ్వని జగన్ సర్కార్
గత 5 ఏళ్లలో రూ.1,475 కోట్లు ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పడం దేనికి సంకేతం?

రైతు పండించిన పంటకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర లభించి నష్టపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు, మిగతా 2లో

## ఏడు దశల తనిఖీ అంటున్నా
# అక్రమాలు ఎలా జరిగాయి
### ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?

- ఈ ఆటలేంటి చంద్రబాబూ?: వైఎస్ జగన్ ఫైర్
- "వెరిఫికేషన్ నో, నో.. ఏడు దశల వెరిఫికేషన్!"
- మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్
- నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం
- నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్



ఏపీ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల పరిశీలనలో ప్రభుత్వం చెబుతున్న మిగతా 2లో

## ప్రపంచ సమస్యలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపాలి

ప్రపంచ వృద్ధికి చోదకశక్తులుగా ఉన్న దేశాలకు ప్రపంచ పాలనలో మరింత కీలక పాత్ర దక్కాలని, ఏకాభిప్రాయంతోనే బ్రిక్స్ కూటమి ముందుకు సాగుతుందని, ఏ దేశానికీ వ్యతిరేకంగా పనిచేయదని స్పష్టం చేశారు.ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందు వరుసలో ఉంటున్నప్పటికీ, నిర్ణయాధికారంలో మాత్రం వెనుకబడే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 'అధికారాల పిరమిడ్'ను ప్రతి దేశానికీ గళం వినిపించే, ప్రతి సభ్యునికీ భాగస్వామ్యం ఉండే 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. మానవాళి పురోగతే దీనికి కేంద్రంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ లక్ష్య సాధన కోసం బ్రిక్స్ సంస్కరణల రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మోదీ ప్రతిపాదించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ-నిర్మాణం అనే మూడు స్తంభాలపై ఈ రోడ్‌మ్యాప్ దృష్టి సారించాలని సూచించారు. ప్రాతినిధ్యం గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో సంస్కరణలను ఇకపై వాయిదా వేయరాదని, స్పష్టమైన కాలపరిమితితో కూడిన లక్ష్యాలతో చర్చలు జరగాలని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పాత్రలు, విధాన ప్రాధాన్యతలను కూడా ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.గత 20 ఏళ్లలో బ్రిక్స్ కూటమి ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుందని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. "మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్లే విధానంతోనే పనిచేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. భారత్ అధ్యక్షతన స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ అజెండాను సామాన్య ప్రజలతో అనుసంధానం చేసేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 30 నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

## ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు.పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## విజ్ఞప్తులు చేయడం కాకుండా, పిల్లల పెంపకాన్ని సులభతరం చేయాలి

ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లోని వైరుధ్యాన్ని విజయసాయిరెడ్డి ప్రస్తావించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఒకే సంతానం, ఆయన కుమారుడికి కూడా ఒకే సంతానం. అలాంటప్పుడు ఇతరులను ఎక్కువ మంది పిల్లల్ని కనమని కోరడం హాస్యాస్పదంగా ఉంది" అని ఆయన విమర్శించారు. ప్రజలు పిల్లల్ని కనాలనే నిర్ణయాన్ని సీఎం విజ్ఞప్తుల ఆధారంగా తీసుకోరని, వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకుంటారని స్పష్టం చేశారు.కుటుంబాలు పిల్లల భవిష్యత్తు గురించి తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేసే అంశాలను విజయసాయిరెడ్డి తన పోస్టులో వివరించారు. "తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, మంచి నివాసం, సంరక్షణ అందించగలమా లేదా అనే ఆర్థిక స్థోమతను బట్టి నిర్ణయాలు తీసుకుంటారు. అంతేకాకుండా, ఉద్యోగ జీవితం, కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకోగలమా అన్నది కూడా ఆలోచిస్తారు" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో జననాల రేటు క్షీణతపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కేవలం విజ్ఞప్తులు చేయడం పరిష్కారం కాదని విజయసాయిరెడ్డి సూచించారు. "పిల్లల పెంపకాన్ని సులభతరం చేసేలా, మరింత అందుబాటులోకి తెచ్చేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలి. తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టినప్పుడే వారు ఎక్కువ మంది పిల్లల గురించి ఆలోచించగలరు" అని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు. పిఠాపురం ఏఈ నూకరాజు కుటుంబం హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నూకరాజు కుమార్తె సౌజన్య భర్త జగదీశ్‌ను తానే చంపానని నిందితుడు విచారణలో వెల్లడించారు. సౌజన్యను పెళ్లి చేసుకుని రూ 25 కోట్ల ఆస్తి కొట్టేసేందుకు జగదీశ్‌కు కొబ్బరి నీళ్లలో సైనైడ్ కలిపి ఇచ్చినట్లు సాధిక్ తెలిపారు. అయితే ఈఘటనపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. "కాకినాడ లవ్ జిహాద్ కేసులో జగదీశ్వరరెడ్డిని సాదిక్ చంపాడన్నది వాస్తవం. ఆస్తులు రాయించుకోటం, స్త్రీలను లోబరచుకోటం, "మత మార్పిడి" అనే మూడింటి కాంబినేషన్‌లో చాలా నేరాలు చాలా మందిపై జరిగాయన్నది నిజం. సాదిక్ బాధితులు తమకు మరింత నష్టం జరగకుండా బయటకు రావటం లేదన్నది కూడా నిజం. పోలీసు శాఖకు ఈ నిజాలన్నీ తెలుసు అన్నది అంతకు మించిన నిజం. ఈ నిజాలన్నింటికీ మించి... ఆంధ్రప్రదేశ్‌లో లవ్ జీహాద్‌లు జరుగుతున్నాయన్నది-- నిజం, నిజం, నిజం!. ప్రతి ఒక్క ఆడపిల్ల, ప్రతి ఒక్క స్త్రీ జాగ్రత్తగా ఉండాలి. ఆలోచన చేయండి... తిరగబడండి!." అని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు వేగంగా పడుతున్నాయి

రామ్మోహన్ నాయుడుతో సమావేశమైనట్లు తెలిపారు. ఈ భేటీలో ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షించినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు అమలును వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దీనికి సంబంధించిన కార్యాచరణను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్‌కు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ కనెక్టివిటీకి సంబంధించి విమానాశ్రయం, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ ఏర్పాటు అవసరాన్ని కేంద్ర మంత్రులకు వివరించినట్లు తెలిపారు. రీజినల్ కనెక్టివిటీని మెరుగుపరచాల్సిన అంశాన్నీ వారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.ఈ మేరకు ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (జీఖూ)ను అభివృద్ధి చేసేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారన్నారు. అలాగే ఇందుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారని కిషన్ రెడ్డి తెలిపారు. మరోవైపు, ఈ విమానాశ్రయం కోసం ఏళ్లుగా చేస్తున్న ప్రయత్నాలు.. వరుస సమావేశాలు, లేఖలు, నిరంతర సమన్వయం నేడు తుది దశకు చేరుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారమయ్యే దిశగా కీలక ముందడుగు పడిందని కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు.కాగా, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, తెలంగాణ అధికారుల మధ్య ఇప్పటికే పలు సమావేశాలు జరిగాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రక్షణ, పౌర విమానయాన అధికారులు 17 ఏప్రిల్ 2026న విమానాశ్రయ స్థలాన్ని పరిశీలించారన్నారు.

## వైఎస్సార్ అభిమానులను, ప్రజలను నమ్మి పార్టీ పెట్టారు.

గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. బొత్స సత్యనారాయణ కుటుంబాన్ని ఎవరూ టచ్ చేయలేరు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే, బొత్స సత్యనారాయణ ఒక రాజకీయ విశ్వ విద్యాలయం అని ప్రశంసించారు.విజయనగరం జిల్లాలో నేడు వైఎస్సార్‌సీపీ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'విజయనగరం జిల్లా కార్యకర్తలు బొత్స 2.ా కోసం ఎదురు చూస్తున్నారు. వైఎస్ జగన్ రాజకీయ పార్టీ పెట్టినప్పుడు నాయకులను నమ్మి పార్టీ పెట్టలేదు. వైఎస్సార్ అభిమానులను, ప్రజలను నమ్మి పార్టీ పెట్టారు. చంద్రబాబుకి కుటుంబాలను విడదీసే చరిత్ర ఉంది. అన్ని కుటుంబాల్లో ఇది జరగొచ్చు.కానీ బొత్స సత్యనారాయణ కుటుంబాన్ని టచ్ చేయలేరు. లోకేష్ చుట్టూ ఐఏఎస్ అధికారులు తిరుగుతున్నారని, చంద్రబాబు అనుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గాడిద కూడా గుర్రంలా కనిపిస్తుంది. ఇప్పుడు లోకేష్ చుట్టూ తిరిగిన అధికారులు, రేపు గాడిద చుట్టూ తిరిగాం అని అనుకునే రోజు వస్తుంది. బొత్స సత్యనారాయణ ఒక రాజకీయ విశ్వ విద్యాలయం. ఎంతో మందిని సర్పంచ్‌ల నుంచి ఎమ్మెల్యేలను చేసిన చరిత్ర ఆయనది' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాగా, అమర్నాథ్.. చిన్న శ్రీను అంశం మాట్లాడుతుండగా బొత్స మరోసారి భావోద్వేగానికి లోనయ్యారు. కన్నీరు పెట్టుకున్నారు.

## బీఆర్ఎస్ నేతలపై కేసులు..
## మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?

అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు."ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు.2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్ధాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి.

# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు."హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి శనివారం వినాయక చవితి, నిమజ్జనం ఏర్పాట్ల సమీక్షలో పాల్గొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని తెలిపారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నానని అన్నారు."మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్ కు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుంది. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలి. ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుంది. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాటు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువుల వద్ద చుట్టూ క్రేన్స్ ఏర్పాటుకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలి. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గణేశ్ ఉత్సవాలను ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణ, బందోబస్తు. మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులతో నేరుగా సమీక్షించే సంప్రదాయాన్ని పునరుద్ధరించామని, స్వయంగా సమస్యలు తెలుసుకునేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండపాల ఏర్పాటు సమాచారాన్ని స్థానిక కమీషనరేట్లకు అందించాలని, దీనివల్ల పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, ఎలాంటి ఊహించని పరిణామాలు ఎదురైనా తక్షణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని స్పష్టం చేశారు.

చెరువుల వద్ద ఏర్పాట్లు..

అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు కల్పించినట్లే.. గణేశ్ నిమజ్జనాలకు కూడా నిర్మాణ దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం కోసం చెరువుల చుట్టూ క్రేన్ల ఏర్పాటుకు వీలుగా చర్యలు ఉండాలన్నారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతర పర్యవేక్షణ జరపాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అధికారులు, మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

# ఏపీ వైద్యరంగానికి డబుల్ ఇంజిన్ బలం

రూ.249 కోట్ల వ్యయంతో నిర్మించిన 22 ఆరోగ్య ప్రాజెక్టులను సంయుక్తంగా ప్రారంభించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర, అత్యాధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చారు.విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ (ఐపీహెచ్) ల్యాబొరేటరీలను నడ్డా, చంద్రబాబు నేరుగా ప్రారంభించి, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఐపీహెచ్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 500 క్రిటికల్ కేర్ బెడ్లతో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి వచ్చాయి.ఈ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి నడ్డా సహకారంతో రాష్ట్ర వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. "త్వరలోనే రాష్ట్రంలో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించబోతున్నాం. ఇది వైద్య రంగంలో ఒక గేమ్ ఛేంజర్ కానుంది. జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం" అని చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. అమరావతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తోందని, లడ్డాఖ్‌లో కూడా అమరావతి గురించి చర్చించుకుంటున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. "అమరావతిలో ఏర్పాటు చేయనున్న 'బయో క్వాంటం వ్యాలీ'కి జాతీయ గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాను. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ప్రారంభం కానుంది" అని కేంద్ర మంత్రి నడ్డాను అభ్యర్థించారు. ఆహారమే ఔషధంగా 'కిచెన్ ఫార్మసీ'ని ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవర్చుకోవాలని సూచించారు. కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీని 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ ఆంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎంతో పారదర్శకంగా, జవాబుదారీతనంతో పూర్తి చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను చేసిన తొలి సంతకం 'మెగా డీఎస్సీ' ఫైలుపైనేనని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీకి కట్టుబడి, చెప్పిన మాట ప్రకారమే డీఎస్సీ నియామక పరీక్షలను నిర్వహించామని తెలపారు. ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి కొన్ని శక్తులు కోర్టుల్లో దాదాపు 350 వరకు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ, ప్రభుత్వం న్యాయపరమైన అడ్డంకులన్నింటినీ తొలగించి పరీక్షలు దిగ్విజయంగా పూర్తి చేసిందని సీఎం చంద్రబాబు వివరించారు.కేంద్రమంత్రి జేపీ నడ్డా ఏపీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా నడ్డా ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంపై భేటీలో చర్చించారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై సైతం సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అక్కడ నుండి విజయవాడ చేరుకున్నారు. విజయవాడ పాత ఆస్పత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్ ను నడ్డా ప్రారంభించారు. అంతేకాకుండా 9సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్ లను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

యువతకు అవకాశాలు కల్పించడమే లక్ష్యం

కేవలం విద్యారంగానికే పరిమితం కాకుండా, పోలీసు శాఖలోనూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా న్యాయస్థానాల్లో ఉన్న వివాదాలను క్లియర్ చేయడం ద్వారా 6,000 మందికి పైగా పోలీస్ ఉద్యోగాలు అందజేశామని తెలిపారు. గతంలో నిలిచిపోయిన ప్రతీ నియామకాన్ని వేగవంతం చేసి అర్హులైన యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు.

నిరంతరం అసత్య ఆరోపణలు

ఇంత పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టినప్పటికీ కొందరు రాజకీయోద్దేశాలతో ప్రభుత్వంపై నిరంతరం అసత్య ఆరోపణలు చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయదని, పారదర్శకత విషయంలో ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏమాత్రం భయపడి వెనక్కి తగ్గదని, విమర్శలు వచ్చినా అధిగమించి ముందుకే వెళ్తామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య రంగం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో సురక్షిత చేతుల్లో ఉందని కేంద్ర ఆరోగ్య, రసాయనాలు--ఎరువుల శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా ప్రశంసించారు. నూతన క్రిటికల్ కేర్ బ్లాకులు, సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను నడ్డా అభినందించారు. చంద్రబాబు నాయకత్వంపై, సత్యకుమార్ కృషిపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు.

# ఏపీలో భారీ వర్షాలు, వరదలపై ప్రజలను అప్రమత్తం చేయండి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్‌తోపాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమీక్షించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, కొన్ని గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు అధికారులు వివరించారు. అధికారులు అందించిన సమాచారం ప్రకారం, జీకే వీధి మండలం గంగవరం సమీపంలో ఆంధ్రప్రదేశ్--ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో సుమారు 15 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోగా, ఆ ప్రాంతంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు దిశా నిర్దేశం చేశారు.వర్షాలు తగ్గే వరకు ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని విస్తృతంగా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అవసరం ఉన్న చోట తక్షణమే పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, అత్యవసర సేవల సిబ్బంది సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సూచించారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్ర ప్రాంతానికి భారీ వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల అధికారులను కూడా అప్రమత్తం చేశారు.రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ సూచనలు చేశారు. ఏఎస్ఆర్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలపై ప్రజలను అప్రమత్తం చేయాలని మార్గనిర్దేశం చేశారు. వాగులు పొంగుతున్న వేళ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.అవసరం ఉన్న చోట తక్షణం పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని అప్రమత్తం చేశారు. గంగవరం సమీపంలో ఆంధ్రప్రదేశ్ – ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయిందని చెప్పుకొచ్చారు. సుమారు 15 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా బయటకు రావద్దని విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.రద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయి

'ఏడు దశల వెరిఫికేషన్' ప్రక్రియపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇన్ని దశల తనిఖీలు జరుగుతున్నాయని చెబుతున్నప్పటికీ, అక్రమాలు వెలుగుచూడటాన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం తేలికగా వ్యవహరిస్తోందని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.ఈ సందర్భంగా జగన్ కొన్ని నిర్దిష్ట ఘటనలను ఉటంకించారు. కొందరు విజేతల పేర్లు జాబితాలో గల్లంతవడం, కొన్ని సర్టిఫికెట్లు నకిలీవని స్వయంగా ఖోఖో క్రీడా సమాఖ్య అధికారులు చెప్పడం, ఒక అభ్యర్థి పేర్కొన్న క్రీడా ఈవెంట్‌ను తాము అసలు నిర్వహించలేదని నాగార్జున విశ్వవిద్యాలయం స్పష్టం చేయడం వంటి ఉదంతాలను ఆయన ప్రస్తావించారు. "ఇన్ని అక్రమాలు బయటపడుతుంటే, అసలు ఎక్కడ, ఏం వెరిఫికేషన్ చేశారు?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా, డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఎలా చెప్పగలదని ఆయన ప్రశ్నించారు. ఈ లోపాలే అక్రమాలకు ఆస్కారం కల్పించాయా అని సందేహం వ్యక్తం చేశారు. జరిగిన తప్పులకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో నెలకొన్న పరిస్థితులపై సమగ్రమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.కాగా, మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది. అయితే, నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని, సర్టిఫికెట్ల పరిశీలన పలు దశల్లో పకడ్బందీగా నిర్వహించామని ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. కొన్ని ఆరోపణలపై అధికారులు మీడియా సమావేశాల్లో వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ, తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెబుతున్న పారదర్శకతకు, ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు మధ్య డీఎస్సీ ప్రక్రియ రాజకీయ వివాదంగా కొనసాగుతోంది.ఏపీ మెగా డీఎస్సీ స్కామ్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి స్పందించారు. వెరిఫికేషన్ పేరుతో అసలేం సాధించారంటూ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏడు దశలు పెట్టినా.. ఒక్కో కేసులో ఒక్కో అంశం బయటపడుతోందన్నారు. ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తుతో చంద్రబాబు సర్కార్ ఆటలాడుతోందంటూ సోషల్ మీడియా వేదికగా మండిపడ్డారు.

"వెరిఫికేషన్ నో, నో.. ఏడు దశల వెరిఫికేషన్!" అంటూ జగన్ ట్వీట్ చేశారు. ముందుగా విజేతల జాబితాను పరిశీలిస్తే.. అందులో సంబంధిత అభ్యర్థుల పేర్లు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఆ తర్వాత ఖోఖో అధికారులను సంప్రదిస్తే.. సర్టిఫికెట్ నకిలీదని తేలిందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ ప్రక్రియను న్యాయమైన, పారదర్శకమైన నియామక ప్రక్రియగా ఎలా పిలుస్తారని ప్రశ్నించారు.

కేసు--1: మెరిట్ లిస్టులో పేర్లు పరిశీలిస్తే.. అసలు పేర్లే కనిపించ లేదు. కేసు--2: ఖో-ఖో అధికారులను సంప్రదిస్తే ఆ సర్టిఫికెట్ నకిలీదని చెబుతున్నారు. కేసు--3: నాగార్జున యూనివర్సిటీలో ఆరా తీస్తే అసలు ఆ స్పోర్ట్స్ ఈవెంటే జరగలేదని తేలింది. మరి 7 దశల్లో వెరిఫికేషన్ చేశామన్న ప్రభుత్వం.. ఆ తనిఖీలు ఎక్కడ చేశారు?, ఏం తనిఖీ చేశారు? అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ ప్రక్రియను నిష్పక్షపాతంగా.. పారదర్శకంగా నిర్వహించామని ఎలా చెప్పగలరు? అని అన్నారు. ఈ లోపాలే డీఎస్సీ అక్రమాలకు అవకాశం కల్పించలేదా? దీనికి నైతిక బాధ్యతను మీరు తీసుకోరా?" అంటూ చంద్రబాబును ఉద్దేశించి వైఎస్ జగన్ ప్రశ్నించారు.

# వైసీపీ హయాంలో రైతులను గాలికొదిలేశారు

రైతుకు అండగా నిలిచి ధరకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకోవడమే మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పేరుతో పెద్దగా ప్రయోజనం కల్పించకపోయినా, భారీగా నిధులు ఖర్చు చేసినట్లు ప్రచారం చేసుకున్నారని మంత్రి విమర్శించారు. బడ్జెట్‌లో కేటాయింపులు చూపించడం, వాస్తవంగా రైతులకు నిధులు అందించడం మధ్య భారీ వ్యత్యాసం ఉందని ఎద్దేవా చేశారు. రైతుల పంటలకు ధరలు పడిపోయినప్పుడు జగన్ ప్రభుత్వం ఎక్కడ ఉంది? రైతులకు ఎంత సాయం చేసింది? అని మంత్రి ప్రశ్నించారు.2025--26 ఆర్థిక సంవత్సరానికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చిత్తశుద్ధితో పనిచేసిందని మంత్రి తెలిపారు. వివిధ పంటలకు మద్దతు ధరల కోసం సుమారు రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా పొగాకు -- రూ.271 కోట్లు, మామిడి -- రూ.261 కోట్లు, ఉల్లి -- రూ.125 కోట్లు, కోకో -- రూ.14 కోట్లు, టమాటా -- రూ.12 కోట్లు ఖర్చు చేసామని తెలిపారు. ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడి, పొగాకు రైతులకు అండగా నిలిచామని వెల్లడించారు. మార్కెట్‌లో తోతాపురి మామిడి ధరలు పడిపోవడంతో రైతులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం కిలోకు రూ.4 చొప్పున ధర లోటు భర్తీ చేసిందని మంత్రి తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల్లోని రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని చెప్పారు. మొత్తం 7.03 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తికి కిలోకు రూ.4 చొప్పున ధర లోటు చెల్లింపు చేసినట్లు మంత్రి వివరించారు. ఆఫ్-స్టైల్, లో-గ్రేడ్ పొగాకు రకాలను సాగు చేస్తున్న రైతులను ఆదుకునేందుకు కిలోకు రూ.10 చొప్పున ప్రోత్సాహకం అందించామని మంత్రి తెలిపారు. మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న వేలాది మంది పొగాకు రైతులకు ఈ నిర్ణయం గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు.రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప, పంటలకు ధరలు పడిపోయినప్పుడు వారికి అండగా నిలిచిన దాఖలాలు ఆ ప్రభుత్వానికి లేవు అని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు.

# వైద్య విద్యలో కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతికతకు పెద్దపీట

అధునాతన సాంకేతికతతో వైద్య విద్యను మరింత బలోపేతం చేస్తాం

పరిశోధనలకు యూనివర్సిటీ తరఫున ఆర్థిక సహకారం

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ పి. చంద్రశేఖర్

వైద్య రంగంలో సరికొత్త విప్లవం!

ఆధునిక సాంకేతికత, పరిశోధనలే భవిష్యత్ వైద్యానికి బలమన్న వైస్‌చాన్స్‌లర్

వైద్య పరిజ్ఞానం--ఆధునిక సాంకేతికత--పరిశోధనల మేళవింపే వైద్య సదస్సులు

44వ ఈఎన్టీ రాష్ట్రస్థాయి సదస్సును ప్రారంభించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ పి. చంద్రశేఖర్













**కర్నూలు వైద్యం, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** వైద్య పరిజ్ఞానం, ఆధునిక సాంకేతికత, పరిశోధనలు, అనుభవాలను పరస్పరం పంచుకునేందుకు వైద్య సదస్సులు వేదికలుగా నిలుస్తాయని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలో వైద్య విద్య, పరిశోధనలు, అధునాతన వైద్య విధానాల అభివృద్ధికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలో నిర్వహిస్తున్న 44వ ఈఎన్టీ రాష్ట్రస్థాయి సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైద్య సదస్సులు కేవలం సమావేశాలు మాత్రమే కాదని, వైద్యరంగంలో ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న అధునాతన వైద్య పద్ధతులు, నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సదస్సులో ఏర్పాటు చేసిన వివిధ శాస్త్రీయ సెషన్లను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య విద్యలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు యూనివర్సిటీ తరఫున ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఈఎన్టీ వైద్య నిపుణులు, వైద్యులు, పీజీ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈఎన్టీ విభాగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సింగరి ప్రభాకర్‌లకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు అందజేశారు.

**అధునాతన వైద్య విధానాలపై ప్రాక్టికల్ శిక్షణ..**

సదస్సు మొదటి రోజు ఐదు ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. మ్యానికిన్స్, షీప్ లంగ్, పిగ్ లంగ్‌పై బ్రాంకోస్కోపీ, షీప్ హెడ్‌పై ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ, కోబ్లేషన్ ట్రైనింగ్, ఫేషియల్ ప్లాస్టిక్స్--ఖీూజజు-×ు, కోతలు, కుట్లులు లేకుండా అంతర్జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న అధునాతన విధానాలపై శిక్షణ, సియాలెండోస్కోపీ తదితర ఆధునిక అంశాలపై వైద్యులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. అదేవిధంగా పీజీ విద్యార్థులు 76 కేస్ ప్రజెంటేషన్లు, 34 కేస్ సిరీస్ ప్రజెంటేషన్లు నిర్వహించారు. ఈ రాష్ట్రస్థాయి ఈఎన్టీ సదస్సుకు మొత్తం 514 మంది నమోదు చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ నందకిషోర్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఛ అడిషనల్ డీఎంఈ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్, ఈఎన్టీ విభాగాధిపతి డాక్టర్ హరికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జయ ప్రకాష్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యంతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

కోడుమూరు సీఐ తబ్రేజ్

గూడూరులో మత పెద్దలతో పోలీసుల సమావేశం

వినాయక వేడుకలు.. సామరస్యానికి వేదిక కావాలి

అన్ని మతాల సహకారంతో ప్రశాంతంగా పండుగ

వదంతులకు దూరంగా.. సామరస్యానికి దగ్గరగా

గూడూరులో శాంతి సందేశం.. పీస్ కమిటీ సమావేశం





**గూడూరు, సెప్టెంబర్ 12 ,(సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు నగర పంచాయతీ పరిధిలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలతో గూడూరు పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. వినాయక చవితి వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్యాన్ని కాపాడటం, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్ఐ రాజ కుల్లాయప్ప పాల్గొని వినాయక ఉత్సవ నిర్వాహకులకు పలు ముఖ్య సూచనలు చేశారు.

**కోడుమూరు సీఐ తబ్రేజ్ చేసిన ముఖ్య సూచనలు:**

వినాయక చవితి వేడుకలను మత సామరస్యానికి ప్రతీకగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

మండపాల ఏర్పాటుకు సంబంధించి పోలీసుల అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి.

ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదు.

ఊరేగింపులు, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలి.

లౌడ్‌స్పీకర్లు, డీజేలు, ఇతర శబ్ద పరికరాల విషయంలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలి.

సోషల్ మీడియాలో వదంతులు, వివాదాస్పద పోస్టులు, రెచ్చగొట్టే సందేశాలను ప్రచారం చేయవద్దు.

ఏదైనా అనుమానాస్పద పరిస్థితి లేదా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

పండుగ సందర్భంగా అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, పరస్పర సహకారంతో వ్యవహరించాలని సూచించారు.

గూడూరులో వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ తబ్రేజ్ కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, మత సామరస్యాన్ని కాపాడుతూ పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసులు అన్ని విధాలా సహకరిస్తారని సీఐ తబ్రేజ్ తెలిపారు.

# మద్యం షాపుల లైసెన్స్ రెన్యువల్ చేసుకోండి



**డోన్ టౌన్, సెప్టెంబర్ 12,(సీమ కిరణం న్యూస్):** మద్యం దుకాణాల నిర్వహణ,విక్రయాల్లో నూతన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఎస్ఎండి జఫరుల్లా హెచ్చరించారు.డోన్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ ఎస్ఎండి జఫరుల్లా తో పాటు ఎస్సై దౌలత్ ఖాన్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల నిర్వహణ,విక్రయాలకు సంబంధించి కొత్త గెజిట్‌ను విడుదల చేసిందని సీఐ తెలిపారు.నూతన నిబంధనల ప్రకారం పాత లైసెన్సుదారులకు 38 శాతం రుసుము పెంపుతో లైసెన్సులను పునరుద్ధరించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు.లైసెన్సుదారులు ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు నిర్దేశిత రుసుములు చెల్లించి లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని సూచించారు.గడువులోగా లైసెన్సులను పునరుద్ధరించుకోని దుకాణాలను తిరిగి నోటిఫై చేసి,టెండర్ల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తామని జఫరుల్లా తెలిపారు.ఒక దుకాణానికి కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే టెండర్ తెరవనున్నట్లు,మూడు లేదా అంతకంటే తక్కువ దరఖాస్తులు వస్తే టెండర్‌ను రద్దు చేసి దరఖాస్తు రుసుమును తిరిగి చెల్లిస్తామని స్పష్టం చేశారు.మద్యం విక్రయాల్లో అక్రమాలకు తావులేకుండా ప్రతి సీసాపై ఉన్న సంకేత కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే విక్రయాలు జరపాలని ఎస్సై దౌలత్ ఖాన్ తెలిపారు.దుకాణాల్లో గరిష్ఠ చిల్లర ధర వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని,నగదు,డిజిటల్ చెల్లింపులకు అవకాశం కల్పిస్తూ ప్రతి విక్రయాన్ని వ్యవస్థలో నమోదు చేయాలని సూచించారు.విక్రయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రతి మద్యం దుకాణంలో నాలుగు నిఘా కెమెరాలు...ప్రతి మద్యం దుకాణంలో 24 గంటలూ పనిచేసే విధంగా నాలుగు నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సీఐ జఫరుల్లా తెలిపారు.నగదు కౌంటర్,అనుమతి గది,వినియోగదారులు నిలబడే ప్రాంతం,ప్రధాన మద్యం నిల్వ ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం చిత్రీకరణ జరిగేలా చూడాలని సూచించారు. 48 మందిపై కేసులు నమోదు...డోన్,బేతంచెర్ల,ప్యాపిలి మండలాల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన 48 మందిపై ఇప్పటివరకు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ.జఫరుల్లా తెలిపారు.నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి గరిష్ఠంగా మూడు సీసాలు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు.పరిమితికి మించి మద్యం కొనుగోలు చేసి అక్రమంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గరిష్ఠ చిల్లర ధర ఉల్లంఘనలు,అక్రమ మద్యం దుకాణాలపై ప్రజలు 14405 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎక్సైజ్ అధికారులు కోరారు.

# కర్నూలులో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు : కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆశీస్సులతో కర్నూలు నగరంలోని జిల్లా గోరక్షణ మహా సంఘం ఆవరణలో వేముల రమేష్ బాబు దంపతుల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అదేవిధంగా నగరంలోని పాత బస్టాండులో వాసవీ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో శేషఫణి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హాజరై ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3 వేల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులు, పర్యావరణం కలుషితమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మట్టి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం సులభంగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్షణ మహా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు రాజలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్, గాయత్రి గోసేవ సమితి అధ్యక్షుడు జగదీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయక విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి : డాక్టర్ శంకర్ శర్మ








**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి ఉత్సవాలు మట్టి వినాయకులతో జరుపుకొని పర్యావరణాన్ని కాపాడాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. కర్నూలు నగరంలోని బండి మెట్ట వద్ద ఉన్న నారాయణ పాఠశాల ఆవరణలో డాక్టర్ శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ విశిష్టతను వివరించారు. వినాయక చవితి పండుగ చిన్న పెద్ద తేడ లేకుండా అందరూ కలిసి మెలిసి ఉత్సాహంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అయితే పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించకుండా కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని డాక్టర్ శంకర్ శర్మ తెలిపారు. వాతావరణం కాలుష్యమైనందువల్లనే ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురవక దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడంలో కర్నూలు ప్రజలు ముందుకు వచ్చి దేశంలోనే కర్నూలు నగరాన్ని సుందరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర విలేకరి నాగరాజుపై దాడి చేసిన పత్తికొండ సీఐని సస్పెండ్ చేయాలి

సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ




**వెల్దుర్తి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** విశాలాంధ్ర విలేకరి నాగరాజుపై దాడి చేసి, పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన విలేకరితో దురుసుగా, రౌడీలా ప్రవర్తించిన పత్తికొండ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ డిమాండ్ చేశారు. విలేకరిపై దాడి జరగడమే కాకుండా, తనపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన విలేకరితో సీఐ దురుసుగా ప్రవర్తించడం, బెదిరింపు ధోరణిలో మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే విలేకరులపై దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే వారిపట్ల అనుచితంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. గతంలో విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఇప్పుడు విశాలాంధ్ర విలేకరిపై దాడి ఘటన వెలుగులోకి రావడం ఆందోళనకరమన్నారు. అధికారాన్ని చూసుకుని విర్రవీగడం సరికాదని, అధికారం శాశ్వతం కాదని హెచ్చరించారు. పోలీసు అధికారులు ప్రజల కోసం పనిచేయాలి కానీ రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ ప్రజాస్వామ్య విలువలను, మీడియా స్వేచ్ఛను అణచివేయడం తగదన్నారు. విశాలాంధ్ర విలేకరిపై జరిగిన దాడిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పత్తికొండ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని సిపిఐ టి. కృష్ణ ప్రకటనలో డిమాండ్ చేశారు.

# చింతలపేట గ్రామం లో త్రాగు నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, సెప్టెంబర్ 12,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలం చింతలపేట గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి శనివారం తక్షణమే స్పందించారు. గ్రామంలో నీటి ఇబ్బందుల గురించి సమాచారం అందుకున్న ఆయన, శనివారం స్వయంగా చింతలపేటను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి, తాగునీటి సరఫరాలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, సంబంధిత శాఖల అధికారులను వెంటనే గ్రామానికి పిలిపించి, నీటి సరఫరా పరిస్థితిపై అక్కడికక్కడే అత్యవసర సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, నీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న సమస్యలైనా నిర్లక్ష్యం చేయొద్దు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిని వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడేది లేదని ఆయన తేల్చి చెప్పారు. చింతలపేట గ్రామ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా త్వరలోనే అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఎమ్మెల్యే కోట్ల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగిన ఏనుగుమర్రి

ఎమ్మెల్యే కోట్ల సమక్షంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**ప్యాపిలి సెప్టెంబర్ 12 (సీమ కిరణం న్యూస్) :** ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ప్రబోధ సేవాసమితి--జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. యువత ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను పరిరక్షిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ నామస్మరణతో గ్రామం మార్మోగింది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, రమేష్, రాంభూపాల్, శివ ప్రసాద్, సుధాకర్ నాయుడు, కేశవులు, శంకర్, లక్ష్మీనారాయణ, సుధాకర్, మోహనకృష్ణ, రామాంజనేయులు, సంగటి అంజి, గ్రామ పెద్దలు, భక్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, త్రైత సిద్ధాంతం నిర్వాహకులు, గ్రామస్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం

మంత్రి టీజీ భరత్ సూచన మేరకు గాయత్రి గో సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక యాగం



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్) :** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ కర్నూలు నగరంలోని జిల్లా గోరక్షణ మహా సంఘం ఆవరణలో గాయత్రి గో సేవా సమితి ఆధ్వర్యంలో వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ సూచన మేరకు ఈ యాగాన్ని నిర్వహించినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, యాగ కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యాగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి గో సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ మంత్రి టీజీ భరత్ సూచన మేరకు వరుణ యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వరుణ దేవుని అనుగ్రహంతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గోరక్షణ మహా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు రాజలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లూరు లక్ష్మయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్, గాయత్రి గో సేవా సమితి అధ్యక్షుడు జగదీష్ గుప్తా, కార్యనిర్వహణ అధికారి శోభ, టీఎస్ విజయ్ కుమార్, గుండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి : సీఐ యుగంధర్

డీజేలకు అనుమతి లేదు..

ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి




**వెల్దుర్తి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సీఐ యుగంధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం మండపం నిర్మాణంలో కట్టెలను ఉపయోగించాలని సూచించారు. అలాగే విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నాణ్యమైన కొత్త ఎలక్ట్రిక్ వైర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు.గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని తెలిపారు, చిన్న స్పీకర్లతోనే వేడుకలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీ సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండి భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు. వినాయక వేడుకల సందర్భంగా ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని ఎస్సై నరేష్ హెచ్చరించారు. రోడ్లపై మద్యం సేవించిఅల్లర్లుచేయడం,ట్రాఫిక్‌కుఅంతరాయంకలిగించడం. చేస్తే చర్యలు తప్పవు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అలాగే వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నరేష్ తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సీఐ యుగంధర్ , ఎస్సై నరేష్, క్రిష్ణగిరి ఎస్సై, కరెంటు ఏఈ రఘునాథ్, కరెంటులైన్మెన్ వీరయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## 20వ రోజుకు చేరిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష

ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి : సీనియర్ న్యాయవాది వై. జయరాజు





**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** రాయలసీమ ప్రాంతానికి న్యాయపరమైన సౌలభ్యం కల్పించేందుకు కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కర్నూలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది వై. జయరాజు దీక్షలో పాల్గొంటున్న న్యాయవాదులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు చేపట్టిన ప్రస్తుత ఆందోళన ప్రభుత్వానికి, ఏ రాజకీయ పార్టీకి లేదా ఏ రాజకీయ నాయకుడికి వ్యతిరేకంగా కాదని స్పష్టం చేశారు. రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ, కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలనే ప్రధాన ఉద్దేశంతోనే ఈ ఆందోళన కొనసాగిస్తున్నామని తెలిపారు. రాయలసీమ ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలంటే కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఇదిలా ఉండగా, బాప్టిస్ట్ ఫీల్డ్ చర్చిల నాయకులు న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వి. నాగలక్ష్మి, ఎస్. రాజేష్, బి. చిన్నయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న కర్నూలులో జాబ్ మేళా : రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు నగరంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 16వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ రంగాల్లో మొత్తం 1,053 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. విద్యార్హతకు అనుగుణంగా వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండనున్న నేపథ్యంలో కర్నూలు నగరంతో పాటు జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్‌కు భరోసా కల్పించడంతో పాటు, వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరూ జాబ్ మేళాకు హాజరై తమ అర్హతకు తగిన ఉద్యోగాన్ని పొందేందుకు ప్రయత్నించాలని సూచించారు. కర్నూలు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌కు మంచి బాట వేసుకోవాలని మంత్రి టీజీ భరత్ ఆకాంక్షించారు.

## కారు పైకప్పుపై లగేజ్ పెడుతున్నారా? మైలేజ్ ఎంత పడిపోతుందో తెలిస్తే షాక్ అవుతారు!

ఝుతీ వీఅశ్రీముస్త్రవ: మైలేజీ తగ్గడంలో గాలి పీడనం మాత్రమే కాకుండా, లగేజీ బరువు కూడా పాత్ర పోషిస్తుంది. ఒక వాహనానికి జోడించిన ప్రతి 45 కిలోగ్రాముల బరువు మైలేజీని సుమారుగా 1 శాతం తగ్గిస్తుందని సాధారణంగా నమ్ముతారు. దీని అర్థం భారీ లగేజిని. వేసవి సెలవుల్లో, లేదా ఇతర సమయాల్లో సుదూర ప్రయాణాలు చేసేటప్పుడు, కారు లోపల ఎక్కువ స్థలాన్ని ఖాళీ చేయడానికి ప్రజలు తరచుగా అదనపు సామానును కారు పైకప్పుపై సర్దుతారు. అయితే పైకప్పుపై సామాను వేయడం వల్ల వాహనం మైలేజ్ లేదా ఇంధన సామర్థ్యంపై ప్రత్యక్షంగా, కొన్నిసార్లు గణనీయంగా ప్రభావం చూపుతుందని చాలా తక్కువ మందికి తెలుసు. నిజానికి ఒక బాక్స్ లేదా సామానును పైకప్పుకు కట్టిన వెంటనే వాహనం ఏరోడైనమిక్ ఆకారం అంటే గాలిని చీల్చుకుంటూ వెళ్లే దాని సామర్థ్యం దెబ్బతింటుంది. ఇది వాహనం గాలి పీడనానికి వ్యతిరేకంగా ఎక్కువ శక్తిని ప్రయోగించేలా చేస్తుంది. అలాగే ఇంజిన్ ఎక్కువ ఇంధనాన్ని వినియోగిస్తుంది. మైలేజ్‌పై పైకప్పుపై సామాను సర్దడం వల్ల కలిగే ప్రభావాన్ని, దానిని ఎలా లెక్కించాలో తెలుసుకుందాం.

### మైలేజీ ఎంత వరకు తగ్గగలదు?

అమెరికా ఇంధన శాఖ నివేదిక ప్రకారం.. వాహనం పైకప్పుపై పెద్ద, వెడల్పాటి కార్గో పెట్టెను ఉంచడం వల్ల నగరంలో ప్రయాణించేటప్పుడు మైలేజీ 2 నుండి 8 శాతం వరకు తగ్గుతుంది. హైవేపై ఈ తగ్గుదల 6 నుండి 17 శాతం వరకు ఉండగా, గంటకు 105 నుండి 120 కిలోమీటర్ల వంటి అధిక వేగంతో ఇది 10 నుండి 25 శాతం వరకు ఉంటుంది. దీని అర్థం వాహనం ఎంత వేగంగా ప్రయాణిస్తే మైలేజీలో తగ్గుదల అంత ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే అధిక వేగంతో గాలి పీడనం గణనీయంగా పెరుగుతుంది.

### పైకప్పు మీద కాకుండా వెనుక భాగంలో సామాను ఉంచడం ఎందుకు మంచిది?

సామానును పైకప్పుకు బదులుగా వెనుక హిచ్ క్యారియర్ లేదా ట్రేకు కట్టినట్లయితే, మైలేజీపై ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది. పరిశోధన ప్రకారం, సామానును వెనుక భాగంలో ఉంచడం వల్ల నగరంలో మైలేజీ కేవలం 1 నుండి 2 శాతం, హైవేపై 1 నుండి 5 శాతం మాత్రమే తగ్గుతుంది. దీనికి కారణం వాహనం వెనుక భాగం ప్రత్యక్ష గాలి ఒత్తిడికి తక్కువగా గురవుతుంది. అయితే పైకప్పుపై ఉన్న సామాను నేరుగా గాలి మార్గంలో ఉండి ఎక్కువ అడ్డంకిని సృష్టిస్తుంది. మైలేజీ తగ్గడంలో గాలి పీడనం మాత్రమే కాకుండా, లగేజీ బరువు కూడా పాత్ర పోషిస్తుంది. ఒక వాహనానికి జోడించిన ప్రతి 45 కిలోగ్రాముల బరువు మైలేజీని సుమారుగా 1 శాతం తగ్గిస్తుందని సాధారణంగా నమ్ముతారు. దీని అర్థం భారీ లగేజీని పైకప్పుకు కట్టినప్పుడు, గాలి పీడనం మాత్రమే కాకుండా అదనపు బరువు కూడా ఇంజిన్‌పై భారాన్ని పెంచి, అధిక ఇంధన వినియోగానికి దారితీస్తుంది. అందుకే నిపుణులు, రోజువారీ డ్రైవింగ్‌లో మైలేజీపై అనవసరంగా ప్రభావం పడకుండా ఉండేందుకు, రూఫ్ బాక్స్ లేదా క్యారియర్ అవసరం లేన వెంటనే దానిని వాహనం నుండి తీసివేయమని ఎల్లప్పుడూ సలహా ఇస్తారు.




# రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్!

కర్నూలు జీజీహెచ్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి

పేదలకు అత్యాధునిక క్రిటికల్ కేర్ వైద్యం ఉచితం : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత










**కర్నూలు వైద్యం, సెప్టెంబర్ 12, (సీమకిరణం న్యూస్):** ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం - ఏబిహెచ్ఐఎం) పథకం కింద కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తెలిపారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించాలనే లక్ష్యంతో పీఎం - ఏబిహెచ్ఐఎం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కర్నూలు జిల్లాతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు చికిత్స కోసం వస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో 200 పడకల క్రిటికల్ కేర్ సదుపాయం ఉన్నప్పటికీ, పెరుగుతున్న అత్యవసర వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా 50 పడకలతో అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ యూనిట్ కర్నూలు జిల్లాతో పాటు పొరుగు ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఆధునిక వైద్య పరికరాలు, సాంకేతిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్‌కు సమీపంలోనే డయాగ్నస్టిక్ సదుపాయాలు ఉండటంతో రక్త పరీక్షలు, సీటీ స్కాన్, ఎంఆర్ఐ తదితర పరీక్షలను త్వరితగతిన నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అవసరమైన సందర్భాల్లో అత్యవసర శస్త్రచికిత్సలను కూడా వేగంగా నిర్వహించి రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఈ సదుపాయాలు దోహదపడతాయని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వైద్య పరికరాలతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఐసీయూ చికిత్సకు ఒక్కో పడకకు రోజుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఖర్చయ్యే పరిస్థితుల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హులైన పేదలకు అత్యాధునిక క్రిటికల్ కేర్ వైద్య సేవలు ఉచితంగా అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### రాయలసీమకు కీలకమైన వైద్య సదుపాయం

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ పీఎం - ఏబిహెచ్ఐఎం పథకం కింద కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్‌కు సుమారు రూ.23.75 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో సివిల్ నిర్మాణ పనులతో పాటు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చినట్లు వివరించారు. ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు, అత్యవసర వైద్య చికిత్స అవసరమయ్యే రోగులకు తక్షణ క్రిటికల్ కేర్ సేవలు అందించేందుకు ఈ బ్లాక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పడకలకు అదనంగా 50 క్రిటికల్ కేర్ పడకలు అందుబాటులోకి రావడంతో అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఏర్పడిందన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌కు అనుసంధానంగా రెండు అత్యవసర ఆపరేషన్ థియేటర్లను కూడా అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. డయాగ్నస్టిక్ బ్లాక్‌కు సమీపంలో క్రిటికల్ కేర్ సదుపాయాలు ఉండటంతో బ్లడ్ ఇన్వెస్టిగేషన్స్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్ వంటి పరీక్షలను త్వరితగతిన నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. దీంతో రోగ నిర్ధారణ, చికిత్సలో జాప్యం తగ్గి అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించవచ్చన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు అత్యవసర, క్రిటికల్ కేర్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 200 క్రిటికల్ కేర్ పడకలు ఉన్నప్పటికీ రోగుల అవసరాలకు అనుగుణంగా అవి సరిపోని పరిస్థితి ఉందని, అదనంగా 50 పడకలు అందుబాటులోకి రావడం ద్వారా పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ ఇంద్రాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీ భాయ్, సీఎస్ఆర్ఎంఓ పద్మజ, జీజీహెచ్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు వ్యవహారంలో దంపతుల అరెస్ట్

రైతులకు సుమారు రూ.2 కోట్లు బకాయి ఉన్నట్లు పోలీసుల వెల్లడి




**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 12 (సీమకిరణం న్యూస్):** రైతుల నుంచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, వారికి పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించకుండా మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దంపతులను ఓర్వకల్లు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.25/2026, ఖ/o 316(5) తీ/ష 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బేతంచర్ల గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాష (42), షేక్ రిజ్వాన భాను (38)లను శనివారం అరెస్ట్ చేసి, కర్నూలులోని గౌరవనీయ జీవీఖీజ, స్పెషల్ మొబైల్ కోర్టు ఎదుట హాజరుపరిచినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను శనివారం కర్నూలు రూరల్ సర్కిల్ కార్యాలయంలో కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, ఓర్వకల్లు ఎస్సై సునీల్ కలిసి వెల్లడించారు.

### 88 లారీల మొక్కజొన్న కొనుగోలు

పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. షేక్ మహబూబ్ బాష ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, కాల్వ తదితర గ్రామాలకు చెందిన రైతుల నుంచి సుమారు 88 లారీల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, వ్యాపారస్తులైన యనబోతుల నాగమ్మ, ఆకుల శ్రీనివాసరావులకు సరఫరా చేసినట్లు గుర్తించారు. ఈ లావాదేవీలకు సంబంధించి మహబూబ్ బాష, అతని భార్య రిజ్వాన భాను, వారి బంధువులకు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంకు ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.

### రూ.4 కోట్లు చెల్లింపులు.. మరో రూ.2 కోట్లు బకాయి

రైతులకు ఇప్పటివరకు సుమారు రూ.4 కోట్లు చెల్లించినప్పటికీ, ఇంకా సుమారు రూ.2 కోట్లు బకాయి ఉన్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. అలాగే ఆకుల శ్రీనివాసరావుకు చెందిన బ్యాంకు ఖాతా నుంచి రూ.5 కోట్లకు పైగా మహబూబ్ బాష, రిజ్వాన భాను బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అందులో కొంత మొత్తాన్ని రైతులకు పూర్తిగా చెల్లించకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.

### బ్యాంకు ఖాతాలపై సమగ్ర విచారణ

ఈ కేసులో నిందితుల బ్యాంకు ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, ఎంత మేరకు మోసం జరిగింది? ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర తెలిపారు. దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# రూ.1 లక్ష ఎక్స్‌ట్రా పేమెంట్‌తో హోమ్ లోన్ టెన్షన్ కట్..

# 30 ఏళ్ల లోన్ 11 ఏళ్లకే పూర్తి!



**Home Loan:** గృహ రుణ ఈఎంఐలలో సాధారణంగా మొదటి సంవత్సరాలలో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేసినప్పుడు, ఈ మొత్తం నేరుగా చెల్లించాల్సిన అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. ఆ తర్వాతి నెలల్లో తగ్గిన అసలు మొత్తంపై. గృహ రుణ జువీ×లు దీర్ఘకాలికంగా ఉంటాయి. ముఖ్యంగా 20 లేదా 30 సంవత్సరాల కాలపరిమితి ఉన్న రుణాలపై గణనీయమైన మొత్తంలో వడ్డీ ఖర్చవుతుంది. అయితే, మీరు ప్రతి సంవత్సరం రుణంలో అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే జువీ×తో పాటు రుణ కాలపరిమితిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. దీనిని 8.5% వార్షిక వడ్డీ రేటును ఉపయోగించి లెక్కిస్తే.. ఈ అదనపు రూ.1 లక్షను ప్రతి సంవత్సరం చివరిలో చెల్లించాలి. ఈఎంఐని తగ్గించడానికి బదులుగా, ముందస్తు చెల్లింపు వల్ల కలిగే పూర్తి ప్రయోజనం రుణ కాలపరిమితిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది.

### రూ.20 లక్షల గృహ రుణం:

మీకు రూ.20 లక్షల గృహ రుణం ఉండి, మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేస్తే, 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 8 సంవత్సరాల 8 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. అంటే మీరు సుమారు 6 సంవత్సరాల 4 నెలల ముందే రుణ విముక్తి పొందవచ్చు. 20 సంవత్సరాల రుణానికి ఈ కాలవ్యవధి సుమారు 10 సంవత్సరాలకు తగ్గుతుంది. అంటే రుణాన్ని సుమారు 10 సంవత్సరాల ముందే తీర్చేయవచ్చు. 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం ద్వారా రుణాన్ని సుమారు 11 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. అంటే ఏకంగా 19 సంవత్సరాల ముందే.

### రూ.30 లక్షల గృహ రుణం:

రూ.30 లక్షల రుణంపై సంవత్సరానికి రూ.1 లక్ష ముందస్తు చెల్లింపు కూడా గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. 15 సంవత్సరాల రుణాన్ని సుమారు 10 సంవత్సరాలలోనే తీర్చేయవచ్చు. దీనివల్ల దాదాపు 5 సంవత్సరాలు ఆదా అవుతాయి. 20 సంవత్సరాల రుణాన్ని సుమారు 11 సంవత్సరాల 9 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. 30 సంవత్సరాల రుణాన్ని సుమారు 13 సంవత్సరాల 10 నెలల్లో తిరిగి చెల్లించవచ్చు. దీనితో మొత్తం రుణ చెల్లింపు సమయం సుమారు 16 సంవత్సరాల 2 నెలలకు చేరుతుంది.

### సంవత్సరానికి రూ.1 లక్షతో ఇంత పెద్ద తేడా ఎందుకు?

గృహ రుణ ఈఎంఐలలో సాధారణంగా మొదటి సంవత్సరాలలో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. మీరు ప్రతి సంవత్సరం అదనంగా రూ.1 లక్ష జమ చేసినప్పుడు, ఈ మొత్తం నేరుగా చెల్లించాల్సిన అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. ఆ తర్వాతి నెలల్లో తగ్గిన అసలు మొత్తంపై వడ్డీ వసూలు చేస్తారు. ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఫలితంగా మీరు మీ రెగ్యులర్ ఈఎంఐలను చెల్లిస్తూ ఉండటంతో రుణ కాలపరిమితి వేగంగా తగ్గిపోతుంది.

### అత్యధిక ప్రభావం ఎక్కడ కనిపిస్తుంది?

దీర్ఘకాలిక రుణాలలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు రూ.20 లక్షల 30 సంవత్సరాల రుణంపై సంవత్సరానికి అదనంగా రూ.1 లక్ష చెల్లించడం వల్ల, ఆ రుణాన్ని సుమారు 19 సంవత్సరాల ముందే తీర్చవచ్చు. అంటే 30 సంవత్సరాలకు బదులుగా సుమారు 11 సంవత్సరాలలోనే రుణాన్ని తీర్చవచ్చు. మీకు ప్రతి సంవత్సరం బోనస్, ఇంక్రిమెంట్ లేదా మరేదైనా అదనపు మొత్తం వస్తే, దానిలో కొంత భాగాన్ని గృహ రుణ ముందస్తు చెల్లింపులో పెట్టుబడిగా పెట్టవచ్చు. దీనివల్ల వడ్డీ భారం, రుణ కాలపరిమితి రెండూ తగ్గుతాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com